పండుటాకులకు పింఛన్ కష్టాలు

- సచివాలయాల వద్ద పింఛన్‌దారుల పడిగాపులు
- వికలాంగులకు తప్పని ఇక్కట్లు

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో పింఛన్‌దారులకు అష్టకష్టాలు తప్పలేదు. పింఛన్ల పంపిణీలో వలంటీర్ల ప్రమేయం లేకపోవడంతో దివ్యాంగులు, నడవలేనివారు అవస్థలు పడుతూ సచివాలయాలకు చేరుకున్నారు. ఎండకు తట్టుకోలేక బస్‌షెల్టర్లు, చెట్లకింద పడిగాపులు కాశారు. ఎట్టకేలకు సాయంత్రం నుంచి పింఛన్ల పంపిణీ మొదలైంది. ఈ బాధలకు కారణమైన చంద్రబాబుపై పింఛన్‌దారులు దుమ్మెత్తిపోశారు. ముసలోళ్ల ఉసురు తగులుతుందంటూ కన్నీటిపర్యంతమయ్యారు. –సాక్షి నెట్‌వర్క్


తడ పంచాయతీ కార్యాలయం వద్ద వేచి ఉన్న పింఛన్‌దారులు


చేడిమాల సచివాలయం వద్ద..


దక్కిలిలో..


పోలిరెడ్డిపాళెం గ్రామ సచివాలయంలో..


కోటపోలూరు -2 సచివాలయం వద్ద ..


వాకాడులో..


వెంకటగిరిలో..


నాయుడుపేటలో..


ఓజిలి సచివాలయం వద్ద..


గూడూరులో..

క్లుప్తంగా

100 రోజులు పని కల్పించాలి

గూడూరురూరల్: ఉపాధి పథకం ద్వారా ప్రతి కూలీకి 100 రోజుల పని కల్పించాలని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ అన్నారు. గూడూరులోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం క్లస్టర్ పరిధిలోని ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఏపీడీ వరప్రసాద్, ఏపీఓ పెంచలయ్య, ఈసీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు..

ఓజిలి: విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అలవరుచుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సోలార్ శాస్త్రవేత కలూరు రమేష్ అన్నారు. ఆర్మేనిపాడు ఉన్నత పాఠశాలలో మేరీ క్యూరీ నోబెల్ పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. పుస్తక రచయిత సురేందర్‌రెడ్డిని అభినందించారు. ఉపాధ్యాయులు మల్లికార్జున, సర్దార్ బాషా, అంకయ్య, నాగమణి, నరసింహరాజు, షౌకత్ హుస్సేన్, చంద్రబోస్, మనోజ్ పాల్గొన్నారు.

నియమావళి అతిక్రమిస్తే చర్యలు

గూడూరురూరల్: ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కిరణ్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో బుధవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

చిల్లకూరు: గర్భిణులు, చిన్న పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యమని తిరుపతి జిల్లా టాస్క్‌ఫోర్సు డీపీఎంఓ శ్రీనివాసులు తెలిపారు. ఏరూరు గ్రామ సచివాలయానికి అనుబంధంగా ఉన్న హెల్త్ క్లినిక్‌ను ఆయన తనిఖీ చేశారు. స్టాటిస్టికల్ అధికారి సి.నాగేంద్రకుమార్, డీపీఓ ప్రకాష్, డీపీహెచ్‌ఎన్‌ఓ బాబిరాణి పాల్గొన్నారు.

నేదురుమల్లి రాజ్యలక్ష్మి విస్తృత పర్యటన


కార్యకర్తలతో నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరిరూరల్: నేదురుమల్లి రాజ్యలక్ష్మి పారవోలు, బాలసముద్రం, కొత్తూరు, విశ్వనాథపురంలో వైఎస్సార్‌సీపీ నేతల ఇళ్లకు వెళ్లి పరామర్శించించారు. ఎంపీటీసీ సభ్యురాలు శ్రీదేవి, నేతలు సదానందంరెడ్డి, మాధవరెడ్డి, బుచ్చిబాబు, అమ్ములు, రత్నం పాల్గొన్నారు.

పరామర్శ


పరామర్శిస్తున్న కిలివేటి, మేరిగ

ఓజిలి: కురుగొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ముమ్మారెడ్డి ఇందిరమ్మ, ఆమె కుమారుడు అనిల్‌రెడ్డిని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పరామర్శించారు. ఇందిరమ్మ భర్త వైఎస్సార్‌సీపీ సీనియర్‌నేత ప్రభాకర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ మేరిగ మురళిధర్ ఇందిరమ్మను పరామర్శించారు. వీరి వెంట ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, చెంగాళమ్మ ఆలయ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ ఇంటింటి ప్రచారం


చీపినాపిలో ప్రచారం చేస్తున్న నేతలు

కలువాయి: చీపినాపి గ్రామంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించింది. తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తి, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెలే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిలను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. జెడ్పీటీసీ సభ్యుడు అనిల్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీదేవి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, పి.కృష్ణయ్య, జమ్మిన రాజారెడ్డి పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం సభకు తరలిరావాలి


నేదురుమల్లి, విబి సాయికృష్ణయాచేంద్ర, మస్తాన్‌యాదవ్

వెంకటగిరిరూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో జరిగే మేమంతా సిద్ధం బహిరంగ సభను వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సూచించారు. స్థానిక నేదురుమల్లి నివాసంలోఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ విబి సాయికృష్ణయాచేంద్ర, బీసీ నేత డాక్టర్ మస్తాన్‌యాదవ్‌లతో కార్యక్రమం విజయవంతం చేయడంపై సమీక్షించారు. నేదురుమల్లి మాట్లాడుతూ సిద్ధం సభకు నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

- నేడు నాయుడుపేటలో మేమంతా సిద్ధం సభ


సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి, కిలివేటి

నాయుడుపేటటౌన్: సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బహిరంగ నేడు నాయుడుపేటకు సమీపం నరసారెడ్డికండ్రిగ గ్రామసమీపంలో జరగనుంది. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సారథ్యంలో తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామ్‌కమార్‌రెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య, గూడూరు అభ్యర్థి మేరిగ మురళి, ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దువ్వూరు బాలచంద్రరెడ్డి సభ జరిగే ప్రాంగణాన్ని బుధవారం పరిశీలించారు. సభకు వచ్చే జనాలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు కిలివేటి సంజీవయ్య అన్నారు. మేమంతా సిద్ధం బస్సు యాత్ర, బహిరంగ సభలను దిగ్విజయం చేసేందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ శ్రేణులందరూ కలిసికట్టుగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు.

మే 27 నుంచి పోలేరమ్మ జాతర

- భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ జాతర చాటింపు పూజలు

నాయుడుపేటటౌన్: నాయుడుపేట గ్రామ దేవత పోలేరమ్మ జాతరను మే 27 తేదీ నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు దేవదాయశాఖ ఈఓ శశాంక్‌కుమార్ తెలిపారు. పోలేరమ్మ జాతర మొదటి చాటింపు పూజలను మంగళవారం అర్ధరాత్రి దేవదాయశాఖ అధికారులతో పాటు విన్నమాల గ్రామ పెద్దకాపు అరవ భూమి శ్రీనివాసులురెడ్డి సారథ్యంలో పూడి రాజేష్, మహేష్‌రెడ్డి, దేవత కిషోర్‌శెట్టి ఆధ్వర్యంలో జాతర చాటింపు పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా అమ్మవారి పుట్టినిల్లు కుమ్మరిమిట్టలో పోలేరమ్మ మట్టి విగ్రహాన్ని తయారు చేసి మెట్టినిల్లుగా శెట్టిపల్లివారివీధికి తరలించి అలంకరించారు. అక్కడ నుంచి సమీపంలోని బజారు నడి వీధిలో అమ్మణికి కుంభం పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి మట్టి ప్రతిమను మార్కెట్ సమీపంలో వారాధి వద్దకు తీసుకుని వెళ్లి నిమజ్జనం చేశారు. మొదటి చాటింపు అనంతరం జాతరను మే 27న ఖతం, 28 తేదీ రాత్రి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొచ్చి 29న తెల్లవారుజామున ఆలయం వద్ద అమ్మవారి నిలుపు, సాయంత్రం ఊరేగింపు, నిమజ్జనతో జాతర ముగించనున్నట్లు దేవదాయశాఖ అధికారులు వెల్లడించారు.


చాటింపు పూజలు నిర్వహిస్తున్న పెదకాపు